పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 73. అల్ ముజ్జమ్మిల్ సూరా పరిచయం

ఇది మక్కాలో అవతరించబడిన సూరా. దీనిలో 20 ఆయత్‌లు, రెండు రుకూలు ఉన్నాయి.

హ(జ్రత్ ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖించారు : సూరయె ముజ్జమ్మిల్ మక్కాలో అవతరించింది. నహాస్, హ(జ్రత్ ఇబ్నె అబ్బాస్ (ర) నుండి ఉల్లేఖించారు. సూరయె ముజ్జమ్మిల్ మక్కాలో అవతరించబడింది. చివరి ఆయత్ మాత్రం మక్కాలో అవతరించలేదు. "ఇన్న రబ్బక య–లము అన్నక తఖూము అద్‌నా" .... అన్నది మదీనాలో అవతరించింది. జాబిర్ బిన్ అబ్దుల్లా (ర) ఉల్లేఖించారు – దైవప్రవక్త (స) పై మొట్టమొదటి వహీ అవతరించినప్పుడు హిరా కొండ గుహ నుండి తిరిగి వస్తూ జి(బ్రయీల్ (అ)ను ఆకాశంలో చూసి గడ గడ వణికి పోయారు. ఇల్లు చేరగానే హ(జ్రత్ ఖదీజా (ర)తో, "వెంటనే కంబళి కప్పు" అన్నారు. అందువల్లనే అల్లాహ్ ఈ సూరాలో ఆయన (స)ను (ప్రేమాతిశయంతో, "ముజ్జమ్మిల్" అని సూరయె ముద్దస్సిర్‌లో "ముద్దస్సిర్" అని సంబోధించాడు. (బుఖారీ, ముస్లిం, తిర్మిజి)

కొందరు వ్యాఖ్యాతలు ఇందుకు కారణం ఇలా వ్రాశారు : వహీ ఆరంభ సమయంలో జి(బ్రయీల్ (అ) ఆయన (స) వద్దకు వచ్చినప్పుడు, వహీ యొక్క గంభీరత కారణంగా ఆయన (స)కు వణుకు పుట్టేది. ఆయన (స) కంబళి కప్పుకున్నారు. అందుచేత ఆయనకు "ముజ్జమ్మిల్" అని బిరుదు ఇవ్వబడింది. కొన్ని దినాల తర్వాత ఈ పరిస్థితి మారిపోయింది. అల్లాహ్ ఆయన (స) కు ప్రశాంతత ప్రసాదించాడు.

అల్లాహ్ ఈ సూరాలో దైవప్రవక్త (స)కు మొదట నమాజ్ చేయడం గురించి, తర్వాత సందేశ ప్రచార కార్యంలో తన జాతి వారి నుండి ఎదురయ్యే బాధలను సహించడం గురించి ఆదేశించాడు. చివరలో ఆయన (స)ను మీరు మీ సందేశాన్ని బహిరంగంగా ప్రచారం చేయమని ఆదేశించాడు.

### 73. అల్ ముజ్జమ్మిల్

**ఆయత్‌లు** : 20 **అవతరణ** : **మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) ఓ కంబళి కప్పుకున్నవాడా? (2) రాత్రి సమయంలో లేచి కొంత సేపు నమాజ్ చెయ్యి. (3) సగం రాత్రి, లేక అందులో కొంత సమయం తగ్గించి (4) లేక దానికంటే కొంత సమయం పెంచి మరియు ఆగి ఆగి ఖుర్‌ఆన్ పఠించు. (5) అతి త్వరలో మేము నీపై ఒక భారీ విషయాన్ని మోపనున్నాము.

آيَاتُهَا 20 ﴿73﴾ سُوْرَةُ الْمُزَّمِّلِ مَكِّيَّةٌ رُكُوْعَاتُهَا 2

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰٓاَيُّهَا الْمُزَّمِّلُ ﴿1﴾ قُمِ الَّيْلَ اِلَّا قَلِيْلًا ﴿2﴾

نِّصْفَهٗٓ اَوِ انْقُصْ مِنْهُ قَلِيْلًا ﴿3﴾

اَوْ زِدْ عَلَيْهِ وَرَتِّلِ الْقُرْاٰنَ تَرْتِيْلًا ﴿4﴾

اِنَّا سَنُلْقِيْ عَلَيْكَ قَوْلًا ثَقِيْلًا ﴿5﴾

| | |
|---|---|
| إِنَّ نَاشِئَةَ ٱلَّيۡلِ هِيَ أَشَدُّ وَطۡـٔٗا وَأَقۡوَمُ قِيلًا ﴿6﴾ إِنَّ لَكَ فِي ٱلنَّهَارِ سَبۡحٗا طَوِيلٗا ﴿7﴾ وَٱذۡكُرِ ٱسۡمَ رَبِّكَ وَتَبَتَّلۡ إِلَيۡهِ تَبۡتِيلٗا ﴿8﴾ رَّبُّ ٱلۡمَشۡرِقِ وَٱلۡمَغۡرِبِ لَآ إِلَٰهَ إِلَّا هُوَ فَٱتَّخِذۡهُ وَكِيلٗا ﴿9﴾ | (6) నిస్సందేహంగా రాత్రి లేవడం స్థిమితానికి, ఖుర్ఆన్ అవగాహనకు చాలా మంచిది. (7) పగటిపూట కూడా నీకు తస్బీహ్ చేసే అవకాశం ఉంది. (8) నీ ప్రభువు నామస్తోత్రం చెయ్యి. ఆయన వైపు ఏకాగ్రతతో మరలు. (9) ఆయనే తూర్పు పడమరల ప్రభువు. ఆయన తప్ప ఆరాధనీయుడు ఎవరూ లేరు. నీవు ఆయననే నీ కార్యసాధకునిగా చేసుకో. |
| وَٱصۡبِرۡ عَلَىٰ مَا يَقُولُونَ وَٱهۡجُرۡهُمۡ هَجۡرٗا جَمِيلٗا ﴿10﴾ | (10) వీరు చెప్పే మాటలకు మీరు ఓర్పు వహించండి. వారిని పట్టించుకోకండి. |
| وَذَرۡنِي وَٱلۡمُكَذِّبِينَ أُوْلِي ٱلنَّعۡمَةِ وَمَهِّلۡهُمۡ قَلِيلًا ﴿11﴾ إِنَّ لَدَيۡنَآ أَنكَالٗا وَجَحِيمٗا ﴿12﴾ وَطَعَامٗا ذَا غُصَّةٖ وَعَذَابًا أَلِيمٗا ﴿13﴾ يَوۡمَ تَرۡجُفُ ٱلۡأَرۡضُ وَٱلۡجِبَالُ وَكَانَتِ ٱلۡجِبَالُ كَثِيبٗا مَّهِيلًا ﴿14﴾ | (11) ధిక్కరించే ఆ సంపన్నుల సంగతి నాకు వదిలేయండి. వారికి మరి కాస్త గడువు ఇవ్వండి. (12) వారి కోసం మా దగ్గర బేడీలు ఉన్నాయి. నరకాగ్ని ఉంది. (13) ఇంకా గొంతులో ఇరుక్కుపోయే ఆహారం, ఇంకా ఎంతో బాధాకరమయిన శిక్ష ఉంది. (14) భూమి, పర్వతాలు కంపించే రోజు, పర్వతాలు ఇసుక తిన్నెలుగా మారిపోయే రోజు (ఈ శిక్ష విధించబడుతుంది). |

1 – 9 వాక్యాలు

అల్లాహ్ దైవప్రవక్త (స) ను సంబోధించి, "కంబళి కప్పుకొని నిద్రించేవాడా! లే, రాత్రి నమాజ్ చెయ్యి" అంటున్నాడు. ఇంకా, మీరు ప్రజల చేత బాధించబడినట్లయితే, అల్లాహ్ వైపు మరలండి అంటున్నాడు. దాని విధానం ఇలా చూపబడింది. రాత్రి తహజ్జుద్ నమాజ్ చేయండి. ఖుర్ఆన్‌ను ఆగి ఆగి పఠించండి. హజ్రత్ ఉమ్మె సలమా (ర.అన్హా) ఉల్లేఖిస్తున్నారు – దైవప్రవక్త (స) ఖిరాత్ విడి విడిగా పఠించేవారు, ఆయన (స) అల్‌హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్ పఠించి ఆగేవారు. తర్వాత అర్రహ్మా నిర్రహీమ్ పఠించి ఆగేవారు. తర్వాత మాలికి యౌమిద్దీన్ పఠించేవారు. (తిర్మిజి)

నమాజ్ చేయడం వలన మనిషి దైవానికి చేరువ అవుతాడు. ఖుర్ఆన్ పఠనం వలన మనిషికి అల్లాహ్ సామీప్యం, బలం, ఘనత, వైభవం, గ్రహించే అవకాశం లభిస్తుంది. ఇంకా, ఖుర్ఆన్ పఠనం వలన మనిషిలో దీక్ష, ఉత్సాహం జనిస్తాయి. నేను ఒంటరివాణ్ణి కాదు. నా వెంట అల్లాహ్ ఉన్నాడు. ఆయన సకల ప్రపంచానికి పాలకుడు. ఈ విధంగా, దైవప్రవక్త (స)కు, మీరు రాత్రివేళ లేచి అల్లాహ్‌ను ఆరాధించండి. తద్వారా మీలో దైవదౌత్య భారాన్ని మోసే, దాని బాధ్యతలు నెరవేర్చే శక్తి లభిస్తుంది అని సూచించడం జరిగింది.

10 – 14 వాక్యాలు

దైవప్రవక్త (స) బలహీనులుగా వున్న సమయంలో ఈ విషయం అవతరించింది. ఆందోళన చెంది ఉన్న

إِنَّآ أَرْسَلْنَآ إِلَيْكُمْ رَسُولًا شَٰهِدًا عَلَيْكُمْ
كَمَآ أَرْسَلْنَآ إِلَىٰ فِرْعَوْنَ رَسُولًا ﴿15﴾
فَعَصَىٰ فِرْعَوْنُ ٱلرَّسُولَ فَأَخَذْنَٰهُ أَخْذًا
وَبِيلًا ﴿16﴾
فَكَيْفَ تَتَّقُونَ إِن كَفَرْتُمْ يَوْمًا يَجْعَلُ
ٱلْوِلْدَٰنَ شِيبًا ﴿17﴾
ٱلسَّمَآءُ مُنفَطِرٌۢ بِهِۦ ۚ كَانَ وَعْدُهُۥ مَفْعُولًا ﴿18﴾
إِنَّ هَٰذِهِۦ تَذْكِرَةٌ ۖ فَمَن شَآءَ ٱتَّخَذَ إِلَىٰ رَبِّهِۦ
سَبِيلًا ﴿19﴾ ع 1 19 13
إِنَّ رَبَّكَ يَعْلَمُ أَنَّكَ تَقُومُ أَدْنَىٰ مِن ثُلُثَىِ
ٱلَّيْلِ وَنِصْفَهُۥ وَثُلُثَهُۥ وَطَآئِفَةٌ مِّنَ ٱلَّذِينَ
مَعَكَ ۚ وَٱللَّهُ يُقَدِّرُ ٱلَّيْلَ وَٱلنَّهَارَ ۚ عَلِمَ أَن
لَّن تُحْصُوهُ فَتَابَ عَلَيْكُمْ ۖ فَٱقْرَءُوا۟ مَا تَيَسَّرَ
مِنَ ٱلْقُرْءَانِ ۚ عَلِمَ أَن سَيَكُونُ مِنكُم
مَّرْضَىٰ ۙ وَءَاخَرُونَ يَضْرِبُونَ فِى ٱلْأَرْضِ
يَبْتَغُونَ مِن فَضْلِ ٱللَّهِ ۙ وَءَاخَرُونَ يُقَٰتِلُونَ فِى
سَبِيلِ ٱللَّهِ ۖ فَٱقْرَءُوا۟ مَا تَيَسَّرَ مِنْهُ ۚ
وَأَقِيمُوا۟ ٱلصَّلَوٰةَ وَءَاتُوا۟ ٱلزَّكَوٰةَ وَأَقْرِضُوا۟ ٱللَّهَ
قَرْضًا حَسَنًا ۚ وَمَا تُقَدِّمُوا۟ لِأَنفُسِكُم مِّنْ
خَيْرٍ تَجِدُوهُ عِندَ ٱللَّهِ هُوَ خَيْرًا وَأَعْظَمَ أَجْرًا ۚ
وَٱسْتَغْفِرُوا۟ ٱللَّهَ ۖ إِنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌۢ ﴿20﴾ ع 2 1 14

(15) మేము ఫిరౌన్ వద్దకు ఒక ప్రవక్తను పంపినట్లుగా మీపై సాక్షిగా చేసి ఒక ప్రవక్తను మీ వద్దకు పంపాము. (16) ఫిరౌన్ ప్రవక్తకు అవిధేయత చూపాడు. మేము అతనిని అత్యంత కఠిన శిక్షలో పట్టుకున్నాము. (17) (మక్కా వాసులారా!) మీరు కూడా తిరస్కరించినట్లయితే బాలలను వృద్ధులుగా చేసివేసే ఆనాటి శిక్షను ఎలా తప్పించుకోగలరు? (18) ఆకాశం దాని బరువుకు బ్రద్దలవుతూ ఉంది. అల్లాహ్ వాగ్దానం నెరవేరి తీరుతుంది. (19) ఇది ఒక జ్ఞాపిక. ఇక ఏ వ్యక్తి అయినా తన ప్రభువు మార్గాన్ని అవలంబించవచ్చు. (20) నిస్సందేహంగా నీ ప్రభువు ఎరిగి వున్నాడు. నీవు మూడింట రెండొంతుల రాత్రి, లేక రాత్రిలో సగభాగం లేక రాత్రిలో మూడవ భాగం నమాజ్‌లో నిలబడతావని, నీ అనుచరులలోని ఒక సమూహం కూడా అలా చేస్తుందని ఆయనకు తెలుసు. అల్లాహ్‌యే రాత్రింబవళ్ళ పరిమాణాన్ని నిర్ణయిస్తాడు. మీరు దీనిని నెరవేర్చలేరని ఆయనకు తెలుసు. కనుక ఆయన మీపై కనికరించాడు. ఇక ఖుర్‌ఆన్‌లో నుండి సాధ్యమయినంత పఠించండి. మీలో రోగగ్రస్తులు కూడా ఉండి ఉంటారని, ఇంకా కొందరు ఉపాధి సంపాదన కోసం ప్రయాణం చేస్తుంటారని, మరికొందరు దైవమార్గంలో జిహాద్ కోసం సిద్ధమవుతారని ఆయనకు తెలుసు. కాబట్టి మీరు సులువుగా (ఖుర్‌ఆన్) పఠించగలిగినంత పఠించండి. నమాజ్ మాత్రం చేస్తూ ఉండండి. జకాత్ చెల్లిస్తూ ఉండండి. అల్లాహ్‌కు అప్పు ఇవ్వండి. అంటే శ్రేష్ఠమయిన అప్పు. ఇంకా మీరు మీ కోసం ముందుగా పంపుకున్న దానిని అల్లాహ్ వద్ద అంతకంటే ఉత్తమంగానూ, పుణ్యంలో అంతకు మించినదిగానూ పొందగలరు. అల్లాహ్‌తో మన్నింపుకై దుఆ చేస్తుండండి. నిస్సందేహంగా అల్లాహ్ గొప్పగా మన్నించేవాడూ, కరుణించే వాడూను.

స్థితిలో ఆయన కంబళి కప్పుకుని పడుకుని ఉన్నారు. ఈ పరిస్థితిలో మక్కాలోని పెద్ద పెద్ద సర్దారులకు యావత్ జాతికి బాధాకరమయిన శిక్ష గురించి వార్నింగ్ ఇవ్వబడటంలోని మతలబు, ఖుర్ఆన్ మానవవాణి కాదు. దైవవాణి, దైవం మాత్రమే ఇటువంటి హెచ్చరిక చేయగలడు. ఆయన సకల సృష్టికి రారాజు. అత్యంత శక్తిశాలి.

15 – 19 వాక్యాలు

ఈ ఆయత్‌లలో దైవప్రవక్త (స) ను వ్యతిరేకిస్తున్న తిరస్కారులు, ముష్రికులకు వార్నింగ్ ఇవ్వబడుతోంది. మేము ఫిరౌన్ వద్దకు ఒక ప్రవక్తను పంపినట్లే మీ వద్దకు ఒక ప్రవక్తను పంపాము. ఫిరౌన్, ప్రవక్త మాటను తిరస్కరించి దైవశిక్షకు గురి అయ్యాడు. అదేవిధంగా మీరు కూడా దైవప్రవక్తను వ్యతిరేకించినట్లయితే ఇహలోకంలోనూ, పరలోకంలోనూ శిక్షకు అర్హులు కాగలరు.

హదీసులో చెప్పబడింది. ఖియామత్ రోజు అల్లాహ్ ఆదం (అ)తో అంటాడు, “నీ సంతానం నుండి నరకానికి (కొందరిని) సమీకరించు. హజ్రత్ ఆదం (అ) అడుగుతారు, “ఓ అల్లాహ్! ఏ విధంగా? ప్రతి వెయ్యిమందిలో తొమ్మిది వందల తొంబయి తొమ్మిదిమందిని” ఆ సమయంలో గర్భిణీ స్త్రీలకు గర్భస్రావం అవుతుంది. పిల్లలు ముసలి వాళ్ళయిపోతారు. (బుఖారీ, తఫ్సీర్ సూరతుల్ హజ్)

20 వ వాక్యం

ఈ రెండవ రుకూ మదీనాలో అవతరించింది. ఇందులో తహజ్జుద్ నమాజ్‌లో సడలింపు ఇవ్వబడింది. ఇప్పుడు, సులభంగా ఎంత సేపు (నఫిల్) నమాజ్ చేయగలిగితే అంతే సేపు చేయండి. సగం రాత్రి లేక అంతకంటే ఎక్కువ సేపు అన్నమాట లేదు. ఇప్పుడు ముస్లింలు ఖచ్చితంగా పాటించవలసిన విషయం, ఐదు పూటల నమాజ్ మరియు దైవం దైవప్రవక్త (స) ఆదేశం ప్రకారం జకాత్‌ను కోశాగారం (బైతుల్ మాల్)లో జమ చేయడం. జకాత్‌ను తమ ఇష్ట ప్రకారం పంచిపెట్టడం ఇస్లాంకు వ్యతిరేకం, జకాత్‌ను బైతుల్ మాల్‌లో జమ చేయాలి. బైతుల్ మాల్ నుండి పేదలకు సహాయం అందాలి. అల్లాహ్ నమాజ్‌ను జకాత్‌నూ కలిపి ప్రస్తావించాడు. వ అఖీముస్సలాత వ ఆతుజ్జకాత్.

నమాజ్, జమాఅత్‌తో (సామూహికంగా) చేసినట్లే జకాత్ కూడా సామూహికంగా చేయవలసి ఉంది. నమాజ్ మస్జిద్‌లో చేయబడుతుంది. జకాత్ బైతుల్ మాల్‌లో జమ చేయబడుతుంది.

ఈనాడు మనం నమాజ్ మాత్రం సామూహికంగా చేస్తున్నాం. కాని జకాత్‌ను వేర్వేరుగా చెల్లిస్తున్నాం. ఇది సరయిన పద్ధతి కాదు. దైవప్రవక్త (స) కాలంలోనూ, సహబాక్రామ్ (రజి) కాలంలోనూ జకాత్ వ్యవస్థ సామూహికంగా నడిచేది.